క్లుప్తంగా

ఉచిత వైద్య సేవలు


భరత్ ఆస్పత్రి వైద్యుడు ధరణిధర్

నల్లగొండ రూరల్: పట్టణంలోని ప్రకాశం బజార్‌లో గల భరత్ ఆస్పత్రి డయాగ్నోస్టిక్ సెంటర్ ద్వితీయ వార్షికోత్సవం, స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ ధరణిధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 నుంచి 26 వరకు రోగులకు ఉచితంగా అన్ని రకాల పరీక్షలు చేస్తామన్నారు. ల్యాప్రోస్కోపిక్, కార్డియాలజీ, జనరల్ సర్జన్, అన్ని రకాల సాధారణ వ్యాధులకు చూస్తామన్నారు.

వ్యాసరచన పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని వి.భవాని బుధవారం నల్లగొండ ఎస్పీ కార్యాలయంలో డ్రగ్స్ నిర్మూలనపై నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో ద్వితీయ స్థానం పొందినట్లు ఆ పాఠశాల హెచ్ఎం అంబటి అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినికి ఆ పాఠశాల ఉపాధ్యాయలు అభినందనలు తెలియజేశారు.

రసాయన పరిశ్రమలపై ఫిర్యాదు

చిట్యాల: పిట్టంపల్లి, వెలిమినేడు, పేరేపల్లి గ్రామాల పరిధిలో కాలుష్యాన్ని వెదజల్లుతున్న రసాయన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్‌లోని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు బుధవారం పిట్టంపల్లి గ్రామానికి చెందిన పర్యావరణ పరిరక్షణ సంస్థ సభ్యులు ఫిర్యాదు చేశారు. పర్యావరణ పరిరక్షణ సంస్థ అధ్యక్షుడు లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శి లింగస్వామిగౌడ్, సహాయ కార్యదర్శి లక్ష్మణ్, అంజి పాల్గొన్నారు.

ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా ఓగోటి సైదులు

శాలిగౌరారం: డీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడిగా మండలంలోని ఎన్జీ కొత్తపల్లి గ్రామానికి చెందిన ఓగోటి సైదులు నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతమ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు.

మాజీ సర్పంచ్ మృతి


రామచంద్రం(ఫైల్)

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ రాచమల్ల రామచంద్రం (85) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స బుధవారం పొందుతూ మృతి చెందారు. ఆయన వట్టిమర్తి గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఇరవై ఏడేళ్లు పనిచేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడిగా, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పనిచేశాడు. మృతుడికి భార్య మీనమ్మతోపాటు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు.

మానవ మనుగడలో కంటి చూపే కీలకం

ఎంజీయూ (నల్లగొండ రూరల్): మానవ జీవన మనగడకు కంటి చూపు కీలకమని ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి ప్రతినిధి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మహాత్మాగాంధీ యూనివర్సిటీలో విద్యార్థులకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన మనిషి నుంచి కార్నియాను స్వీకరించి చూపులేనివారికి అమర్చితే అందరి లాగానే ఈ ప్రపంచాన్ని చూడవచ్చన్నారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి, కామర్స్ ప్రిన్సిపాల్ ఎంవీఎస్.రెడ్డి, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ హరికాంత్, పిచ్చయ్య, శేఖర్‌రెడ్డి, అశోక్, చంద్ర పాల్గొన్నారు.

మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్‌గా ఉమారాణి



నకిరేకల్: నకిరేకల్ మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్‌గా ప్రస్తుతం వైస్ చైర్‌పర్సన్‌గా ఉన్న 11వ వార్డు కౌన్సిలర్ మురారిశెట్టి ఉమారాణి కృష్ణమూర్తి(కాంగ్రెస్)ని నియమిస్తూ బుధవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 12న మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్(బీఆర్ఎస్)పై కాంగ్రెస్ ఆధ్వర్యంలో 16 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టి పదవి నుంచి దింపిన విషయం విదితమే. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నూతన చైర్మన్ ఎన్నిక పూర్తయ్యేంత వరకు ఉమారాణిని ఇన్‌చార్జ్‌గా నియమించారు. గురువారం ఆమె బాధ్యతలు చేపట్టనున్నారని కమిషనర్ బాలయ్య తెలిపారు.

బ్యాగు చోరీ

నకిరేకల్ : నకిరేకల్–నల్లగొండ హైవేపై తాటికల్ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు స్కూటీపై వెళ్తున్న వారినుంచి బ్యాగ్ లాక్కెళ్లిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. కేతేపల్లి మండలం గుడివాడకు చెందిన భార్యాభర్తలు నల్లగొండకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నారు. తాటికల్ శివారులో ఫ్లైఓవర్ వంతెన సమీపంలోకి రాగానే నల్లగొండ వైపు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులు స్కూటీపై వస్తున్న వారినుంచి బ్యాగ్ లాక్కెళ్లారు. బ్యాగ్‌లో విలువైన వస్తువులు ఏమీ లేవు. ఆధార్, పాన్ కార్డులు, దుస్తులు ఉన్నాయని బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

స్వాతంత్య్ర వేడుకలకు పరేడ్ గ్రౌండ్ సిద్ధం


స్వాతంత్య్ర దినోత్సవ ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్, ఎస్పీ, అదనపు కలెక్టర్, ఆర్డీఓలు


పోలీస్ పరేడ్ గ్రౌండ్ వేదిక వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలు, సోఫా సెట్లు


స్వాతంత్య్ర దినోత్సవానికి ముస్తాబైన నల్లగొండలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్

నల్లగొండ క్రైం: స్వాతంత్య్ర దినోత్సవానికి జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ముస్తాబవుతోంది. ఈ ఏర్పాట్లను బుధవారం కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్రపవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొటోకాల్ నిబంధనల ప్రకారం సీట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హాజరై ఉదయం 9 గంటలకు జాతీయ జెండా ఆవిష్కరిస్తారని తెలిపారు. అనంతరం మంత్రి ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శకటాల ప్రదర్శన, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాల పంపిణీ, వివిధ పథకాల లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ, స్టాళ్ల సందర్శన ఉంటుందన్నారు. వారివెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, డీఈఓ భిక్షపతి, డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ మేనేజర్ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ రవి, డీఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలి

- కలెక్టర్ నారాయణరెడ్డి


రోగి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ నారాయణరెడ్డి

నల్లగొండ టౌన్: ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే రోగులతో వైద్యులు, సిబ్బంది స్నేహపూర్వకంగా మెలగాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం నల్లగొండ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని మేల్, ఫీమేల్ వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. ఏఏ కారణాలతో ఎక్కడ నుంచి ఎక్కువగా రోగులు వస్తున్నారని డాక్టర్లను, ఇత వివరాలను సూపరింటెండెంట్ డాక్టర్ రమణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రులపై వచ్చే ఫిర్యాదుల కోసం కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా కంట్రోల్ రూం ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని అన్ని ఆస్పత్రులు, అందులో పనిచేసే డాక్టర్లు, సిబ్బందిపై ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అనంతరం ఎమర్జెన్సీ వార్డులో శానిటేషన్, సిబ్బంది, నర్సులతో, మెడికల్ వార్డులో రోగులతో మాట్లాడారు. రోగులతో దురుసుగా ప్రవరిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆస్పత్రిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసురావాలన్నారు. కార్యక్రమంలో కార్మిక శాఖ ఉప కమిషనర్ శ్యాంసుందర్, సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

చిట్యాల: గ్రామాల్లో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించి డ్రగ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని కలెక్టర్ నారాయణరెడ్డి పేర్కొన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రూపొందించిన డ్రగ్స్ రహిత తెలంగాణ ప్రచార పోస్టర్‌ను బుధవారం నల్లగొండలోని కలెక్టర్ కార్యాలయంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు డ్రగ్స్ నిర్మూలన ఉద్యమంలో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గాదె వినోద్‌రెడ్డి, అనంతుడు ఫౌండేషన్ చైర్మన్ మోత్కూరు శ్రీనివాస్, డాక్టర్ తోట నర్సింహాచారి, విపంచి కోఆర్డినేటర్ బూరుగు గోపికృష్ణ, కూరెళ్ల నర్సింహాచారి పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా యాత్ర


మునుగోడు : మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

మునుగోడు: దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. బుధవారం మునుగోడులో బీజేపీ నాయకులు హర్‌ఘర్ తిరంగా యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్య్రం కోసం ఎంతోమంది తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా బ్రిటీష్‌వారిపై పోరాడారని కొనియాడారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దూడల భిక్షం గౌడ్, జిల్లా కార్యదర్శి బొడిగే అశోక్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణుకుమార్, వేదాంతం గోపీనాథ్, మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్‌గౌడ్, నకరకంటి లింగస్వామి, అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య పాల్గొన్నారు.

ఎంజీయూ (నల్లగొండ రూరల్): విద్యార్థులు స్వాతంత్య్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మద్దిలేటి అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ యూనివర్సిటీలో విద్యార్థులతో హర్‌ఘర్ తిరంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో పోరాట పటిమ ఉండాలన్నారు. సమాజానికి మంచి చేసే విధంగా పోరాట స్ఫూర్తిని నింపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కామర్స్ ప్రిన్సిపాల్ వెంకట రమణారెడ్డి, శేఖర్, వీరస్వామి, ఆనంద్, శ్రీనివాస్, హరి పాల్గొన్నారు.

చిట్యాల: బీజేవైఎం ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలోని బుధవారం హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ గరిషే నరేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పొట్లపల్లి నర్సింహ, పట్టణ అధ్యక్షుడు కూరెళ్ళ శ్రీను, బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి ఈడుదల మల్లేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి పున్న విష్ణు, గుంటోజు నాగాచారి, మైల పరమేష్, వెంకన్న, ప్రశాంత్, సైదులు, నరేందర్‌చారి పాల్గొన్నారు.

మర్రిగూడ : బీజేపీ మండల అధ్యక్షుడు పాత్లావత్ రాజేందర్‌నాయక్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కేంద్రంలో హర్‌ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గ్యార యాదగిరి, బోయపల్లి రాజుగౌడ్, చాపల వెంకటేష్, ఆంబోతు భాస్కర్‌నాయక్, గ్యార రామలింగం, కుక్కల వెంకటేష్, చెల్లం శంకర్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వీధిలైట్లు ప్రారంభం

మునుగోడు: మండలంలోని కొరటికల్ గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నిధులు రూ.2 లక్షలతో ఏర్పాటుచేసిన వీధి లైట్లను బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మందుల బీరప్ప ప్రారంభించారు. గ్రామశాఖ అధ్యక్షుడు దండు లింగస్వామి, కాంగ్రెస్ అద్దంకి యాదగిరి, రామలింగం, సీపీఐ నాయకులు మునుగోటి దయాకర్, స్వామి, రమణారెడ్డి పాల్గొన్నారు.

బీసీ రాజ్యాధికార సమితి కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్ : బీసీ రాజ్యాధికార సమితి జిల్లా కమిటీని బుధవారం నల్లగొండలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మార్గం సతీష్, ఉపాధ్యక్షుడిగా గడగోజు విజయ్, జిల్లా కార్యదర్శిగా దీకొండ నవీన్‌కుమార్, పట్టణ అధ్యక్షుడిగా చెన్నోజు రాజు, ఉపాధ్యక్షుడిగా బత్తుల నర్సింహ, యువజన కార్యదర్శిగా కర్నాటి జితేందర్, ప్రచార కార్యదర్శిగా జిల్లపల్లి రమేష్, మహిళా అధ్యక్షురాలిగా ఖమ్మంపాటి శంకర్‌దుర్గ ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి నియామక పత్రాలు అందజేశారు.

బూర్గు అంజన్న స్ఫూర్తితో ఉద్యమించాలి


బూర్గు అంజయ్య విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు బూర్గు అంజయ్య స్ఫూర్తితో యువత ఉద్యమించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బూర్గు అంజయ్య 21వ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం కట్టంగూర్ మండలంలోని ఈదులూరు గ్రామంలో నిర్మించిన అంజన్న విజ్ఞాన కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పటేల్, పట్వారి, భూస్వాముల, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా ఉద్యమించిన వీరుడు అంజన్న అని కొనియాడారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి కోటేశ్వర్‌రావు, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, మాజీ సర్పంచ్ ఐతగోని నారాయణగౌడ్, అరుణోదయ విమలక్క, రాయి కృష్ణ, జాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, కొమరయ్య, పజ్జూరు ఉపేంద్ర, బీవీ చారి, పోలె పవన్, బూర్గు సత్తయ్య, దేవయ్య, నాగేష్ ఉన్నారు.

ఎమ్మెల్యే సతీమణికి పరామర్శ

నకిరేకల్ : అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సతీమణి యాదమ్మను బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

'ఆదర్శ' ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి


కనగల్ : పాఠశాలలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

కనగల్ : మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు బదిలీలు చేపట్టాలని కోరుతూ కనగల్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయలు బుధవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో టీఎస్ ఎంఎస్‌టీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి విజేయందర్, ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు నర్సింహ, ప్రకాష్, వెంకటేష్, తిరుమలేశ్, చిన్నయ్య, లావణ్య, వసంత, సంధ్య, శ్రీనివాస్, అరవింద్ కవిత, స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ: ఆదర్శ పాఠశాలల్లో 11 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, 2వ ఫేజ్‌లో నియామకమైనవారికి నోషనల్ ఇంక్రిమెంట్, తెలంగాణ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి, అభిలాష్, ఆంజనేయులు, విజయలక్ష్మీ, సతీష్‌రాజ్, ప్రియదర్శిని, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, శ్రీను, మీనాకుమారి, విజయ్‌కుమార్, నస్రీన్‌లు పాల్గొన్నారు.

దాతలు, పూర్వ విద్యార్థుల చేయూత


చిట్యాల: షూస్ అందజేస్తున్న మాజీ సర్పంచ్ నర్రా మోహన్‌రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం రాఫేల్


నల్లగొండ టౌన్: మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి

నల్లగొండ టౌన్: పట్టణంలోని 11వ వార్డు కతాల్‌గూడ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు వార్డు నివాసి వెంకటరెడ్డి బుధవారం బూట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయమన్నారు. అనంతరం దాత కంచరకుంట్ల వెంకటరెడ్డి–రాణి దంపతులను ఆయన సన్మానించారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండెంపల్లి సరోజ, విజయలక్ష్మి, గుజ్జుల జనార్దన్‌రెడ్డి, కంకణాల నాగిరెడ్డి, దండెంపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

చిట్యాల: వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్ఎస్‌లో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం సీఐగా విధులు నిర్వహిస్తున్న బూరుగు శ్రీనివాస్‌గౌడ్ జెడ్పీహెచ్ఎస్‌లోని విద్యార్థులకు సుమారుగా రూ.20 వేలతో షూస్, రెండు జతల సాక్స్‌లను ఏర్పాటు చేశారు. అదే విధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 90 మంది విద్యార్థులకు సీఐ బూరుగు శ్రీనివాస్‌గౌడ్, నర్రా కిశోర్‌రెడ్డి సంయుక్తంగా సుమారుగా రూ.40 వేలతో షూస్‌లు, రెండు జతల సాక్స్‌లు టైలు, బెల్ట్‌లు, ఐడీ కార్డులను ఏర్పాటు చేశారు. జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు డి.సూర్యప్రకాష్, శీలం మధుసూదన్ విద్యార్థులకు ఐడీకార్డులు, బెల్ట్‌లు సమకూర్చారు.వీటిని బుధవారం విద్యార్థులకు షూస్, టైలు, బెల్ట్‌లను మాజీ సర్పంచ్ నర్రా మోహన్‌రెడ్డి, రిటైర్డ్ హెచ్‌ఎం రాంపల్లి రాఫేల్ అందజేశారు. హెచ్‌ఎంలు రమేష్, జానకి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మేడి శ్రీలత, నరేష్, ఆసరా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ, గోపాల్ పాల్గొన్నారు.

శాలిగౌరారం: పెర్కకొండారం ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సమకూర్చిన రూ.లక్ష విలువ కలిగిన షూ, టై, బెల్ట్‌లను ఎంఈఓ నాగయ్య అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు సైదులు, కిశోర్, రాజు, ఆంజనేయులు, జలేందర్, వెంకటేశ్, లింగేశ్, వెంకన్న, సతీష్, శ్రవణ్ పాల్గొన్నారు.

జాబ్ మేళాకు విశేష స్పందన

నల్లగొండ: నల్లగొండలోని ఉపాధి కల్పన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. ఈ మేళాకు ఐదు ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు జూనియర్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ సామ మాధవరెడ్డి తెలిపారు. 117 మంది నిరుద్యోగ అభ్యర్థులు పాల్గొనగా 22 మందికి ఉద్యోగం లభించినట్లు తెలిపారు.

శారదా దేవిగా రేణుకా ఎల్లమ్మ


దర్వేశిపురం ఆలయంలో అమ్మవారు

కనగల్ : భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి శ్రావణ మాసం సందర్భంగా బుధవారం శారదాదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. మహిళా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

వైద్యుల నిరసన


నల్లగొండ టౌన్: నిరసన తెలియజేస్తున్న జూనియర్ డాక్టర్లు

నల్లగొండ టౌన్: కోల్‌కతాలో డాక్టర్ మౌనిక దేపానాథ్ హత్యను ఖండిస్తూ బుధవారం నల్లగొండలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి (జీజీహెచ్) ఎదుట జూనియర్ డాక్టర్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. డాక్టర్ దేపానాథ్ హత్యకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల రక్షణకు ప్రత్యేక చట్టం తేవాలని, ఔట్ పోస్టులను పెంచాలన్నారు. మౌనిక దేపానాథ్ కుటుంబాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు సమద్, స్వప్న, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కోల్‌కతాలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్యను ఖండిస్తూ నకిరేకల్ ఏరియా ఆస్పత్రిలో డాక్టర్లు, సిబ్బంది బుధవారం కొవ్వొత్తులు వెలిగించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంబాబు, డాక్టర్లు శ్రీకాంత్, స్వాతి, వెంకటరమణ, అనిల్ కుమార్, కరుణ్‌కుమార్, కృష్ణవేణి, సిబ్బంది ఉమామహేశ్వరి, పద్మావతి, శ్రీధర్, బాబురావ్, కాంపాటి శ్యాం తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బోనాల కోలాహలం


బోనాల వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

నకిరేకల్ : పట్టణంలోని మాస్టర్ మైండ్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో బుధవారం బోనాల పండుగ వేడుకలను కోలాహలంగా జరుపుకున్నారు. చిన్నారులు, మహిళా ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి బోనాలను నెత్తిన పెట్టుకుని ప్రదర్శనగా వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపాల్ కనుకుంట్ల సునీత వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో...

నకిరేకల్‌లోని కృష్ణవేణి పాఠశాలలో బుధవారం బోనాల వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గవర్నర్‌ను సన్మానించిన రెడ్‌క్రాస్ ప్రతినిధులు


బొకే అందజేస్తున్న రెడ్‌క్రాస్ ప్రతినిధులు

నల్లగొండ టూటౌన్: రెడ్‌క్రాస్ సంస్థ బాధ్యులు బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ వైస్ చైర్మన్ డా.పుల్లారావు, రెడ్‌క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

గడువులోగా సీఎంఆర్ పూర్తిచేయండి


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ: ప్రభుత్వం విధించిన గడువు మేరకు సెప్టెంబర్ చివరి నాటికి సీఎంఆర్ లక్ష్యం పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు. బుధవారం నల్లగొండ కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సీఎంఆర్‌పై రైస్ మిల్లర్లు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 2022–23 సంవత్సరం ధాన్యానికి సంబంధించి త్వరగా బియ్యాన్ని లిఫ్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, టీఎస్ డబ్ల్యూసీ రీజనల్ మేనేజర్ పద్మావతి, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు నారాయణ, కార్యదర్శి భద్రయ్య పాల్గొన్నారు.

17 నుంచి ఎల్ఆర్ఎస్ అర్జీలు పరిష్కరించాలి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఈ నెల 17 నుంచి పూర్తిస్థాయిలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎల్ఆర్ఎస్‌పై నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. ఎల్ఆర్ఎస్‌పై ప్రతి గ్రామ పంచాయతీకి ఒక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ తీసుకున్న బృందాలు 17వ తేదీన పూర్తి స్థాయిలో పనిచేయాలన్నారు. అధికారులు మురళి, దుర్గరావు, లక్ష్మీనారాయణ, ఆర్డీఓలు, డీఎల్‌పీఓలు, ఎంపీఓలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలి

నకిరేకల్: మున్సిపాలిటీ కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్ అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డీఆర్‌డీఓ ఎర్రబెల్లి శేఖర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన నకిరేకల్‌లోని జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. కలెక్టర్ దత్తత తీసుకున్న ఈ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు, ఎన్ఆర్ఐలు, స్థానిక దాతల సహకారం తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయాన్ని సందర్శించి ఉపాధిహామీ, ఐకేపీ విభాగాల ప్రగతిపై సమీక్షించారు. ఆయన వెంట ఎంపీడీఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, ఏపీఎం నరహరి, సీసీలు ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

శాలిగౌరారం: మండల కేంద్రలోని మార్కెట్‌కాలనీలో రెండు రోజులపాటూ జరుగనున్న ముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు దేవత విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఊరేగించారు.

మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

శాలిగౌరారం: మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో గీతాంజలి ఉన్నత పాఠశాల విద్యార్థులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలపై ఎస్‌ఐ సైదులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో పాటూ పాఠశాల కరస్పాండెంట్ దొంతూరి పరమేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

కట్టంగూర్ : హిందువులపై బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులకు నిరసనగా బుధవారం బీజేపీ మండల నాయకులు కట్టంగూర్‌లో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కోమటి భాస్కర్, పాదూరి వెంకట్‌రెడ్డి, ఓరుగంటి హరిబాబు, నాగరాజు, నీలం నాగరాజు, గంజి ఆంజనేయులు, అంతటి రాజు, జలేందరాచారి, తాటిపాముల శ్రీనివాస్ ఉన్నారు.

నేడు ముత్యాలమ్మ బోనాలు

నకిరేకల్ : పట్టణంలో గురువారం ముత్యాలమ్మ బోనాల వేడుకలు జరగనున్నాయి. స్థానిక వార్డు కౌన్సిలర్ దైద స్వప్న, ఆలయ చైర్మన్ యోగానందం, కాంగ్రెస్ నేత దైద రవీందర్, చౌగోని శ్రీను, కొండ జానయ్యగౌడ్ ఏర్పాట్లను పరిశీలించారు.

సంక్షిప్త సమాచారం

నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

నల్లగొండ: విద్యార్థులు విద్యతోపాటు మంచి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని నారాయణ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్కూల్ హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్ ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులను ఏజీఎం అభినందించి బ్యాడ్జీలు అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, డీన్ విజయ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

12 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

తిప్పర్తి: వ్యాన్‌లో 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో పట్టుకున్నట్లు ఎస్‌ఐ రాజు తెలిపారు. లబ్ధిదారుల నుంచి రేషన్ బియ్యం సేకరించి తరలిస్తున్న భువనగిరి మండలం పచ్చర్లబొడ్డు తండా గ్రామానికి బానోతు మోహన్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. వ్యాన్ సీజ్ చేసి మోహన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

10 మంది పేకాటరాయుళ్లకు జైలుశిక్ష

రామగిరి(నల్లగొండ): పేకాట ఆడుతూ పట్టుబడిన జూదరులకు జైలుశిక్ష విధిస్తూ నల్లగొండ జిల్లా కోర్టు స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ధరణికోట రాము బుధవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. కనగల్ మండలం పగిడిమర్రిలో గత నెల పేకాట ఆడుతూ 10మంది పోలీసులకు పట్టుబడ్డారు. వారిని కోర్టులో హాజరుపర్చగా ప్రాసిక్యూషన్ వాదనలతో ఏకీభవించిన మెజిస్ట్రేట్ ధరణికోట రాము 10మందికి ఒక్కరోజు జైలు శిక్షతో పాటు రూ.4వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

స్వాతంత్య్ర సమరయోధులకు సన్మానం

నల్లగొండ టూటౌన్: దేశ విభజన గాయాల స్మారక దినం సందర్భంగా బుధవారం బీజేపీ కార్యాలయంలో సైనికులు, స్వాతంత్య్ర సమరయోధులను బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, పిల్లి రామరాజుయాదవ్, పోతెపాక సాంబయ్య, చింత ముత్యాల్‌రావు, రావెల్ల కాశమ్మ, వంగూరి రాఖీ పాల్గొన్నారు.

బ్యాంకు సేవలపై అవగాహన

మర్రిగూడ : ఖాతాదారులు బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని శివన్నగూడ యూనియన్ బ్యాంక్ మేనేజర్ సురేందర్‌బాబు అన్నారు. బుధవారం బ్యాంక్ సేవల సమయం ముగిసిన అనంతరం సిబ్బంది, ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. రుణాలు పొందిన వారు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు.